# DD9 వారా

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 227 | హైదరాబాద్, ఏప్రిల్, మంగళవారం 07, 2026 | పేజీలు : 07 వెల : 3.00


**మంచిమాట**

నీకున్నదంతా ఏదో ఒకరోజున ఇచ్చేయాల్సిందే. నీవెంట ఏదీ తీసుకెళ్ళలేవు. అంచేత ఆ ఇచ్చేదేదో ఇప్పుడే ఇవ్వు. ఇచ్చే గొప్ప అవకాశాన్ని నువ్వే వాడుకో. ఇవ్వడంలోని ఆనందాన్ని అనుభవించాల్సింది నువ్వేకానీ నీ వారసులు కాదు.



05

ఉద్యోగుల ఆరోగ్యమే లక్ష్యం : కలెక్టర్ ఇలా త్రిపాఠి

# పండ్ల మార్కెట్ భూముల మీద రేవంత్‌రెడ్డి కన్ను

కోహెడ పండ్ల మార్కెట్ భూములపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టినట్లు హరీశ్ రావు విమర్శ

ఎక్కడ భూములు కనిపిస్తే వాటిని అమ్మివేయడం మాత్రమే ప్రస్తుత ప్రభుత్వ పని అని ఆరోపణ

రంగారెడ్డి జిల్లా కోహెడ పండ్ల మార్కెట్ స్థలాన్ని హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి పరిశీలన

ప్రభుత్వాలు రైతుల కోసం పనిచేయాలి, దళారుల కోసం కాదు అని హరీశ్ రావు స్పష్టం

**మార్కెట్ భూసేకరణలో గతంలో రూ.10 కోట్లు రైతులకు అందించాం**

**ప్రపంచంలో ప్రతిభిన్నంగా కోహెడ ఫ్రూట్ మార్కెట్ నిర్మించాలన్న ప్రణాళిక**

**రూ. 1000 కోట్లతో డీపీఆర్ సిద్ధం చేసి, 100 ఏళ్ల దృష్టితో మార్కెట్ రూపకల్పన**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** కొహెడలో ఫ్రూట్ మార్కెట్ కోసం కేటాయించిన 200 ఎకరాల భూమిని అడ్డ దారిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట నియోజకవర్గం ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. సోమవారం ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని కొహెడలో ఫ్రూట్ మార్కెట్ కు కేటాయించిన స్థలంలో బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కొహెడ ఫ్రూట్ మార్కెట్ పరిరక్షణ, భూ బాధితుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఫ్రూట్ మార్కెట్ భూములను పరిశీలించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు హాజరై మాట్లాడారు. ఎల్బీనగర్ లో ...మిగతా 2లో





# మళ్ళీ వస్తా.. నిధులు ఇస్తా..!

ఆదిలాబాద్ జిల్లాలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

రూ.1238 కోట్లతో పలు ప్రాజెక్టులకు శ్రీకారం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి సభలో పాల్గొన్న సీఎం

గత పదేళ్లలో జరగని అభివృద్ధిని చేస్తున్నామని వ్యాఖ్య

ప్రతిపక్షాలపై బురదజల్లే రాజకీయాల ఆరోపణ

అక్రమ అరెస్టులు, నిర్బంధాలపై పూర్వ ప్రభుత్వంపై విమర్శలు

ప్రజా ప్రభుత్వాన్ని ప్రజల పోరాటాల ఫలితంగా పేర్కొన్న సీఎం

ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు, వ్యక్తిగత శత్రుత్వం లేదని స్పష్టం

తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలవాలని పిలుపు

**హైదరాబాద్, (డిడి9 వార్త):** రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో నిర్వహించిన బహిరంగ సభకు ఆయన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి హాజరయ్యారు. ముందుగా ఆదిలాబాద్ కు రూ.1238 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్లలో గత పాలకులు చేయని పనులు చేస్తున్నామన్నారు. కానీ ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక ఎంత సేపు బురద జల్లే ప్రయత్నమే చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ గడీల పాలన, రాక్షస పాలన రానివ్వమని ...మిగతా 2లో



03

## హైదరాబాద్ లో ఫుడ్ సేఫ్టీ వాకథాన్

రాష్ట్రంలో ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం

జలవిహార్ నుంచి హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వరకు వాకథాన్

ఆరోగ్యపరిరక్షణలో ప్రజల భాగ్వస్వామ్యం అవసరం

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

# అధికారం అంటే మాకు హోదా కాదు..



'పీపుల్స్ మార్చ్' పాదయాత్రతో ప్రజల సమస్యలపై అవగాహన

కేవలం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతు భరోసా కింద జమ

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల 'ఇందిరమ్మ బీమా' పథకం

ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగవంతం

'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మాణంపై దృష్టి

సామాజిక అంతరాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

ఆదాయం సృష్టించి ప్రజలకే పంచడం ప్రభుత్వ లక్ష్యం

సీఎం రేవంత్ రెడ్డి హామీలను 100%అమలు చేస్తామని భరోసా

**హైదరాబాద్, (డిడి9 వార్త):** ప్రజల సంక్షేమం తప్ప తమకు ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలు లేవని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకే ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన తెలిపారు. అధికారాన్ని స్వార్థ ...మిగతా 2లో

# జాతీయరహదారులపై పశువుల సంచారం కరెక్ట్ కాదు



తరుచూ మూగజీవాలు ప్రమాదాలకు గురవుతున్నాయి

వాహనదారులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు

ప్రజల భద్రతకు ఇది పెద్ద సవాల్ గా మారింది

ప్రభుత్వాలు ఈ సమస్యకు పరిష్కారం చూపించాలి

పశువుల చొరబాటును అరికట్టేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు ఏంటి

నాలుగు వారాల్లో వివరాలు ఇవ్వండి: సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**హైదరాబాద్, (డిడి9 వార్త):** దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై పశువుల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాల తీవ్రతపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రహదారులపై నిర్లక్ష్యంగా తిరుగుతున్న పశువుల వల్ల తరచూ ప్రమాదాలు ...మిగతా 2లో

## సీఎం విజయన్ ఏమైనా దైవాంశ సంభూతుడా?

రాహుల్ గాంధీ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పై తీవ్ర విమర్శలు

విజయన్ పాలనలో అహంకారం కనిపిస్తున్నదని అన్నారు

త్రిస్సూర్ ఎన్నికల ప్రచార సభలో బీజేపీ–వామపక్షాల (ఎల్డీఎఫ్) మధ్య రహస్య అవగాహన ఉందని సంచలన ఆరోపణలు

వామపక్షాలకు సహాయం చేసేందుకు కేంద్రం ఇలా వ్యవహరిస్తోందని ఆరోపణ



03

# తులం బంగారం హామీ త్వరలో అమలు

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు హామీలపై చర్చ

ప్రతిపక్షాలు అమలు లేకపోవడంపై విమర్శలు

అధికార పార్టీ కౌంటర్: ఎక్కువ హామీలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి

మంత్రి శ్రీధర్ బాబు తాజా వ్యాఖ్యలు

మెజార్టీ హామీలు అమలులో, మిగతా హామీలు త్వరలో అమలు

యూట్యూబ్ ఇంటర్వ్యూలో మంత్రి స్పష్టం: అన్ని హామీలు నూటికి నూరు శాతం అమలు

ముఖ్యంగా తులం బంగారం హామీ త్వరలో అమలు చేస్తామనో భరోసా



**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలపై గర్భగర్భా చర్చ జరుగుతున్న సమయంలో, రాష్ట్ర మంత్రులపై ప్రతిపక్షాల విమర్శలు కొనసాగుతున్నాయి. ఆరు హామీలను చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లుగా ముఖ్యమైన హామీలను అమలు చేయకపోవడంతో ప్రతిపక్షాలు గుప్పుగుప్ప విమర్శలు ...మిగతా 2లో

# పాకిస్థాన్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు

ఆ దేశంలో హస్తం పార్టీకి సత్సంబంధాలు

దేశంలో కాంగ్రెస్ పవర్ లోకి రావాలని పాక్ కోరుకుంటోంది

దేశ భద్రత విషయంలో కాంగ్రెస్ పార్టీది నిర్లక్ష్యధోరణి

అందుకు దేశం భారీ మూల్యం చెల్లించుకున్నది

ఎన్నికల సమయంలో విదేశీ ప్రభావాలు పెరుగుతున్నాయి

దేశ ప్రజలు ఈ సమయంలో అప్రమత్తంగా ఉండాలి

అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్రమోడీ



**అస్సాం, (డిడి9 వార్త):** అస్సాం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. అస్సాంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రసంగించిన ఆయన, కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌తో అనుబంధాలు కొనసాగిస్తోందని ఆరోపించారు. దేశ భద్రత విషయంలో ప్రతిపక్షం నిర్లక్ష్య ధోరణి కారణంగా గతంలో దేశం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. "సిందూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పాక్‌కు అనుకూలంగా వ్యవహరించింది. ఇది కొత్త విషయం కాదు.. ...మిగతా 2లో

# పండ్ల మార్కెట్ భూముల మీద రేవంత్‌రెడ్డి కన్ను

**మొదటిపేజీ తరువాయి**



గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్లో ట్రాఫిక్ ఇబ్బందులను, పొల్యూషన్, ప్రజల ఆరోగ్యాలను, రైతుల శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొహెడ లో 200 ఎకరాలలో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ నిర్మించాలని గతంలో కేసీ ఆర్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.
అయితే ఈ భూమి సేకరణలో భాగంగా మార్కెటింగ్ శాఖ ద్వారా సాగులో ఉన్న రైతులకు రూ.10 కోట్ల నష్టపరిహారం అందజేయడం జరిగిందన్నారు. 2020లో జీఓ 11 ఫ్రూట్ మార్కెట్ ను నోటిపై చేస్తూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జీఓ విడుదల చేశారని తెలిపారు. ఈ మార్కెట్ నిర్మాణానికి మార్కెటింగ్ శాఖ ద్వారా రూ. 350 కోట్ల సుబ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ మార్కెట్ ను అనుసంధానం చేస్తూ ఫిష్, పూలు, కోల్డ్ స్టోరేజ్, రైతులకు విశ్రాంతి గదులు, విదేశాలకు వెళ్లే పండ్లు ప్యాకింగ్ వంటి అంశాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో వెయ్యి కోట్ల రూపాయలతో డీపీఆర్ ను బీఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మార్కెట్ నిర్మాణానికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాల్సింది పోయి.. మార్కెట్ భూమిని అడ్డ దారిన అమ్మేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. మూడు వేల కోట్ల రూపాయల విలువ గల భూమిని సీఎం రేవంత్ రెడ్డి టీజీఐఐసీ ఇచ్చి అక్కడ నుంచి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.
ముఖ్యమంత్రి అయి ఉండి దళారుల కోసమో వ్యాపారుల కోసమో పని చేయకూడదనీ, రాష్ట్రం లో ఉండే లక్షలాది మంది పండ్లు పండించే రైతుల కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ హౌసింగ్ సొసైటీ (దిల్) భూమిలో జనాభా ప్రాతిపదికన తమ వాటా తమకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారని, తెలంగాణ హై కోర్టులో కేసు వేశారన్నారు. ఈ కేసు లో థర్డ్ పార్టీకి భూములు కేటాయించవద్దని హై కోర్టు ఆర్డర్ జారీ చేసిందనీ, కానీ ముఖ్య మంత్రి తన కమీషన్ల కోసం ఫ్రూట్ మార్కెట్ ను కోహెడలోని ఏపీ హౌసింగ్ సొసైటీ (దిల్) భూమిలోకి మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కారు ఎక్కడ భూములు ఖాళీగా ఉంటే వాటిని కాజేయాలని చూస్తుందన్నారు. అన్ని విధాలుగా రెడీగా ఉన్న ఫ్రూట్ మార్కెట్ ను చెట్లు, గుట్టల్లోకి తరలించడం అన్యాయమన్నారు. ఈ ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం వల్ల రాష్ట్రంలో వేలాది మంది రైతులు లబ్ధి పొందుతారని, వేలాది మంది జీవనం సాగిస్తారని తెలిపారు. ఈ ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందని, ఎంతోమందికి ఉపాధి లభిస్తుందన్నారు. కోర్టు కేసులు ఉన్న భూమి లోకి ఫ్రూట్ మార్కెట్ తరలిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రైతుల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ఎంత దూరమైన పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఇక్కడే ఫ్రూట్ మార్కెట్ నిర్మించే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు చేపడుతుందని, స్థానిక రైతులు, నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కోటి ఎకరాలను ప్రొహిబిషన్ లో పెట్టి రైతుల ఉసురు పోసుకుంటున్నారని అన్నారు. పక్కనే ఉన్న రాందాస్ పల్లి గ్రామంలో సర్వే నంబర్ 41 లో 1200 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోహిబిషన్ కింద పెట్టడం జరిగిందన్నారు. దీంతో రైతులు, సాగులో ఉన్న ఎస్సీ, బీసీ లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. ఖాళీగా ఉన్న భూములను ప్రొహబిషన్ కింద పెట్టి సెటిల్మెంట్ లకు పాల్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రొహిబిషన్ లిస్టులో నుంచి రైతుల భూములను తీసివేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడే ఫ్రూట్ మార్కెట్ నిర్మించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి తో పోరాటం చేసి నిర్మాణం చేయించాలని, అప్పుడే తుమ్మల రైతుల పక్షపాతిగా ఉంటారన్నారన్నారు. ప్రభుత్వానికి కనువిప్పు జరిగేందుకు... ప్రజలకు నిజాలను తెలియజేసేందుకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. దిల్ భూముల్లో సాగులో ఉన్న రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి, నాయకులు సత్తు వెంకట రమణారెడ్డి, దండెం రామ్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు

**మొదటిపేజీ తరువాయి**

చాలా కాలంగా కొనసాగుతున్న సంబంధం. ఇలాంటి చర్యలు దేశ భద్రతను దెబ్బతీస్తున్నాయి'' అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో విదేశీ ప్రభావాలు పెరుగుతున్నాయని, దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.
ఇదే అంశంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కూడా కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇటీవల కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, గౌరవ్ గోగోయ్ నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లకు సంబంధించిన సమాచారం పాకిస్థాన్ సోషల్ మీడియా వేదికల నుంచి సేకరించబడినట్టు తాము గుర్తించామని తెలిపారు. అస్సాం ఎన్నికలను ప్రభావితం చేసేందుకు విదేశీ శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.
అదేవిధంగా, ఎన్నికలు సమీపిస్తున్న వేళ పాకిస్థాన్‌లోని కొన్ని టెలివిజన్ ఛానళ్లలో అస్సాం రాజకీయాలపై ప్రత్యేకంగా 11 టాక్ షోలు నిర్వహించారని, వాటిలో కాంగ్రెస్‌కు అనుకూల వ్యాఖ్యలు వినిపించాయని పేర్కొన్నారు. ఇది గతంలో ఎప్పుడూ జరగలేదని, నిన్న జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కూడా పాక్ జోక్యం స్పష్టంగా కనిపించిందని విమర్శించారు.
మరోవైపు, అస్సాం ముఖ్యమంత్రి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ చేసిన ఆరోపణలపై కూడా రాజకీయ దుమారం రేగుతోంది. సీఎం సతీమణి రిణికి భూయాన్ శర్మకు మూడు దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయని, ఆస్తులను అఫిడవిట్‌లో వెల్లడించలేదని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ ఆరోపణలను ఖండించిన సీఎం హిమంత బిశ్వ శర్మ, నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.
ఈ నేపథ్యంలో ఆయన సతీమణి రిణికి భూయాన్ శర్మ తనపై వచ్చిన ఆరోపణలపై కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు. పోలీసులు చట్టం ప్రకారం విచారణ జరుపుతారని, ఇప్పటికే పాస్‌పోర్ట్ అంశంపై అస్సాం పోలీసులు దర్యాప్తు నిర్వహించారని తెలిపారు. దుబాయ్‌కు చెందిన పాస్‌పోర్ట్ నకిలీదని అక్కడి అధికారిక వెబ్‌సైట్‌లోనే స్పష్టమైందని పేర్కొన్నారు. మిగతా ఆరోపణలపై సంబంధిత దేశాల నివేదికలు త్వరలో వచ్చే అవకాశం ఉందని చెప్పారు.
అస్సాం ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు-ప్రత్యారోపణలు ముదురుతున్నాయి. విదేశీ జోక్యం ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు రాజకీయ వేడిని మరింత పెంచుతున్నాయి. ఎన్నికల ఫలితాలపై ఇవి ఎంతవరకు ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది.



# మళ్ళీ వస్తా.. నిధులు ఇస్తా..!

**మొదటిపేజీ తరువాయి**


2030 లో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అక్రమ అరెస్ట్‌లు,నిర్బంధాల సంస్కృతి కొనసాగిందన్నారు. ఎన్నో పోరాటాలు చేస్తేనే ప్రజా ప్రభుత్వం వచ్చిందని అందుకే ప్రజా పాలన సంబరాలు చేసుకుంటున్నామన్నారు. ఎన్నికల వరకే రాజకీయమని, మేము రాజకీయ ప్రత్యర్థులమే కానీ శత్రువులం కాదన్నారు. తెలంగాణ అంటేనే దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు.

**ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా..**

ఆదిలాబాద్ జిల్లాపై ప్రత్యేక అభిమానం ఉందని, మళ్ళీ మళ్ళీ వస్తూనే ఉంటానని నిధులు ఇస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో పీపుల్స్ మార్చ్ ఇక్కడ మొదలై ఖమ్మంలో విజయవంతంగా ముగిసిందన్నారు. గతంలో తాను గూడాలలో తిరిగినప్పుడు గమనించిన సమస్యలను ఇచ్చిన హామీలను ప్రస్తుతం ఒక్కొక్కటిగా నెరవేరిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో అందరికీ విద్యా, వైద్యం అందాలని,2030 లోపు ఆదిలాబాద్ జిల్లాను అత్యంత అభివృద్ధి చేసి చూపిస్తాం అన్నారు. ఇక్కడ అపారమైన ఖనిజ,వనరుల సంస్కృతి సంపదలున్నాయన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో రూ.1238 కోట్లతో అభివృధి పనులు ప్రారంభించామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని,సాగు నీటి సమస్యను ప్రస్కరిస్తామన్నారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ల సహకారంతో ఎయిర్ పోర్ట్ కోసం కృషి చేశామని, జూన్ 2న ఎయిర్ పోర్ట్ పనులకు శిలాఫలకం వేసి పనులు ప్రారంభిస్తామన్నారు.అదేవిధంగా పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తామని, యూనివర్సిటీ ఏర్పాటు కోసం త్వరలో ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. బాసర ఆలయ అభివృద్ధి కోసం రూ.225 కోట్లు మంజూరు చేశామన్నారు. దేశంలోనే బాసర ఆలయాన్ని గొప్ప ఆలయంగా తీర్చి దిద్దుతామన్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్ అభ్యర్థన మేరకు ఆలయానికి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. నిర్మల్ లో యంగ్ ఇండియా స్కూల్ మంజూరు చేస్తామన్నారు. మళ్ళీ 2 నెలలకు ఒకసారి ఆదిలాబాద్ జిల్లాకు వస్తానన్నారు.

**బాసర జ్ఞాన సరస్వతి ఆలయం**

దర్శనానంతరం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి ప్రాజెక్టులకు ఈ సందర్భంగా శ్రీకారం చుట్టనున్నారు. ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు అధికారులు



తెలిపారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం పునరాభివృద్ధి కోసం సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వం రూపొందించింది. ఈ మాస్టర్ ప్లాన్‌లో ఆలయ విస్తరణ, యాత్రికుల సౌకర్యాల మెరుగుదల, పార్కింగ్ సదుపాయాలు, నది తీర అభివృద్ధి, వసతి సముదాయాలు, క్యూ లైన్ల ఆధునీకరణ, భక్తుల కోసం డిజిటల్ సదుపాయాల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ ప్రణాళికలోని ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం అధికారికంగా విడుదల చేసింది. ఇక ఆలయాన్ని దేశవ్యాప్తంగా ప్రముఖ విద్యా ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. విద్యారంభానికి ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రానికి మరింత మంది భక్తులు, పర్యాటకులు ఆకర్షితులయ్యేలా ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత బాసర క్షేత్రం రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక గమ్యస్థానంగా అవతరించే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తమవుతోంది.

# అధికారం అంటే మాకు హోదా కాదు..

**మొదటిపేజీ తరువాయి**



ప్రయోజనాల కోసం కాకుండా, ప్రజలకు మేలు చేసే సాధనంగా ఉపయోగిస్తున్నామని చెప్పారు. సమాజంలో సమానత్వం నెలకొల్పడం, ప్రతి వర్గానికి న్యాయం చేయడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు ద్వారా ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తూ, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని భట్టి విక్రమార్క వివరించారు.
ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ఆయన మరోసారి స్పష్టం చేశారు. పిప్రి నుంచి ప్రారంభించిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ద్వారా రాష్ట్రంలోని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని చెప్పారు. అధికారం అనేది హోదా కాదని, అది ఒక బాధ్యత అని పేర్కొంటూ, అనేక పథకాలు, హామీలను ఎలా అమలు చేస్తున్నారనే విషయంపై ఇతర రాష్ట్రాల నాయకులు కూడా ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఈ రాష్ట్రంలో పుట్టడం అదృష్టంగా భావించే పరిస్థితులు సృష్టించాలనే లక్ష్యంతో పాలన సాగిస్తున్నామని ఆయన వెల్లడించారు.
రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ. 5 లక్షల 'ఇందిరమ్మ బీమా' పథకాన్ని అమలు చేస్తున్నామని, ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కొనసాగుతోందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రి బహిరంగ సభలో మాట్లాడుతూ, కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసి వ్యవసాయ రంగానికి బలాన్ని చేకూర్చామని చెప్పారు. సామాజిక అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం రాష్ట్రవ్యాప్తంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.
పిప్రి నుంచి ప్రారంభమైన పాదయాత్ర సమయంలో, అప్పటి పీసీసీ చీఫ్‌గా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతామని భట్టి విక్రమార్క ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఆదాయం సృష్టించి, ఆ సంపదను తిరిగి ప్రజలకే పంచడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

# తులం బంగారం హామీ త్వరలో అమలు

**మొదటిపేజీ తరువాయి**

గుప్పిస్తోన్నాయి. అధికార పార్టీ మాత్రం హామీలను అమలు చేస్తున్నామని కౌంటర్ చేస్తున్నారు.
ఈ నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల హాట్ కామెంట్స్ చేశారు. ఆయన ప్రకారం, తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో మెజార్టీ ఇప్పటికే అమలులో ఉందని, మిగతావి కూడా త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. తాజాగా ఓ యూట్యూబ్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఆయన సమగ్రంగా స్పందించారు. ఆయన స్పష్టం చేసినట్లుగా, ఇచ్చిన అన్ని హామీలు నూటికి నూరు శాతం అమలు చేయబోతున్నారని, ముఖ్యంగా ప్రజలలో చాలా ప్రతిస్పందనలను పొందుతున్న తులం బంగారం హామీ కూడా త్వరలో అమలు కానుందని భరోసా ఇచ్చారు.

**హామీల అమలు తర్వాతే ఎన్నికలకు**

ఈ ఐదేళ్ల టర్మ్ లోపే మేమిచ్చిన హామీలన్నీ అమలు చేశాకే మళ్లీ ప్రజల వద్దకు వెళ్తామన్నారు. మేము ఇచ్చిన మేనిఫెస్టోలో 420 హామీలు లేవని కావాలనే నంబర్ చెప్పి ప్రజలను పక్కదారి పట్టించేలా బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్‌కు ప్రజలకు ఏ రకంగా పక్కదారి పట్టించాలనే జిమ్మిక్కు తెలుసు. మేము చాలా ప్రాక్టికల్ గా ఉంటూ ప్రజలకు ఆచరణ యోగ్యమైన కార్యక్రమాలు చేపడదామని చూస్తున్నాం. కొద్దిగా ఆలస్యం అయినా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చూస్తున్నామన్నారు.

**సీఎంకు, మంత్రులకు మధ్య గ్యాప్‌పై**

ముఖ్యమంత్రి ఓ కెప్టెన్‌గా ముందుకు వెళ్తున్నారని కెబినెట్ మంత్రులంతా సీఎంతో సమన్వయంతో పని చేస్తున్నారని శ్రీధర్ బాబు క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు మధ్య విభేదాలు ఉన్నాయని మీడియాలో వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. పీసీసీ రేస్‌లో శ్రీధర్ బాబు ఉన్నారు అని జరుగుతున్న ప్రచారంపై స్పందిస్తూ బీసీ బిడ్డ మహేశ్ కుమార్ గౌడ్ పార్టీని సమర్ధవంతంగా నడిపిస్తున్నారని చెప్పారు. మేము అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ప్రతిపక్షాలు కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఈ పద్ధతి మానుకోవాలన్నారు.



# జాతీయరహదారులపై పశువుల సంచారం కరెక్ట్ కాదు

**మొదటిపేజీ తరువాయి**



చోటుచేసుకుంటున్నాయని, ఈ ఘటనల్లో వాహనదారులతో పాటు మూగజీవాలు కూడా ప్రాణాలు కోల్పోతున్నాయని ధర్మాసనం ఆవేదన వ్యక్తం చేసింది. ప్రజల భద్రతకు ఇది ఒక పెద్ద సవాల్‌గా మారిందని వ్యాఖ్యానించింది. ఈ అంశంపై దాఖలైన పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పిల్) పిటిషన్‌ను విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై పశువుల చొరబాటును అరికట్టేందుకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటో నాలుగు వారాల్లోగా వివరించాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.

**ప్రమాదాలపై కోర్టు ఆందోళన**

దేశంలో రహదారి ప్రమాదాలు ఇప్పటికే ఒక పెద్ద సమస్యగా ఉన్న సమయంలో, పశువుల కారణంగా జరిగే ప్రమాదాలు మరింత ఆందోళనకరంగా మారుతున్నాయని కోర్టు పేర్కొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో, అటవీ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల గుండా వెళ్లే జాతీయ రహదారులపై పశువులు అకస్మాత్తుగా రహదారిపైకి రావడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. డ్రైవర్లు నియంత్రణ కోల్పోయి వాహనాలు ఢీకొనడం, వాహనాలు బోల్తాపడడం వంటి ఘటనలు తరచూ వెలుగుచూస్తున్నాయి. ఈ ప్రమాదాల్లో మానవ ప్రాణనష్టం మాత్రమే కాకుండా, పశువులు కూడా పెద్ద సంఖ్యలో మరణిస్తున్నాయి. మూగజీవాల ప్రాణరక్షణ కూడా ప్రభుత్వాల బాధ్యతేనని కోర్టు స్పష్టం చేసింది. ప్రజల ప్రాణాలు, పశువుల రక్షణ రెండూ సమానంగా ప్రాధాన్యం కలిగినవేనని వ్యాఖ్యానించింది.

**మార్గదర్శకాలపై పిటిషనర్ విజ్ఞప్తి**

ఈ కేసులో పిటిషన్ దాఖలు చేసిన వ్యక్తి, జాతీయ రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించేందుకు దేశవ్యాప్తంగా ఒకే విధమైన మార్గదర్శకాలు (నేషనల్ గైడ్‌లైన్స్) రూపొందించాలని కోర్టును అభ్యర్థించారు. ప్రస్తుతం రాష్ట్రాలవారీగా భిన్న విధానాలు అమల్లో ఉన్నప్పటికీ, అవి సరైన ఫలితాలను ఇవ్వడంలేదని ఆయన వాదించారు. జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల వెంట ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ద్వారా పశువుల ప్రవేశాన్ని పూర్తిగా నిరోధించవచ్చని పిటిషనర్ సూచించారు. ముఖ్యంగా అధిక రద్దీ ఉన్న మార్గాలు, ప్రమాదాల సంఖ్య ఎక్కువగా నమోదవుతున్న ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, పశువులు రహదారిపైకి రావకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు.

**పరిహారం చెల్లింపులపై సూచనలు**

పశువుల కారణంగా జరిగే ప్రమాదాల్లో గాయపడిన లేదా ప్రాణాలు కోల్పోయిన బాధితులకు సరైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కూడా పిటిషనర్ కోర్టును కోరారు. ప్రస్తుతం ఈ తరహా ఘటనల్లో బాధితులకు నష్టపరిహారం అందించే విధానాలు స్పష్టంగా లేవని, దీనివల్ల బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వాదించారు.
ఈ అంశాన్ని కూడా కోర్టు గమనించి, ప్రభుత్వాలు తమ స్పందనలో దీనిపై స్పష్టమైన వివరాలు ఇవ్వాలని సూచించింది. రహదారి భద్రతను కేవలం ట్రాఫిక్ నియంత్రణతోనే పరిమితం చేయకుండా, అన్ని కోణాల్లో సమగ్ర చర్యలు అవసరమని ధర్మాసనం అభిప్రాయపడింది.

**కేంద్రం, రాష్ట్రాలకు నోటీసులు**

ఈ కేసులో భాగంగా కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా తమ తమ ప్రాంతాల్లో అమల్లో ఉన్న చర్యలు, భవిష్యత్ ప్రణాళికలు, విధానాలు ఏమిటో వివరించాలని ఆదేశించింది. ముఖ్యంగా జాతీయ రహదారుల భద్రతపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించింది.

**సమస్య తీవ్రతపై నిపుణుల అభిప్రాయం**

రవాణా రంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం, దేశంలో వేగంగా పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా రహదారి మౌలిక వసతులు అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పశువుల నియంత్రణ అంశం మాత్రం నిర్లక్ష్యం చెయ్యబడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పశువులను స్వేచ్ఛగా వదిలేయడం, పశుసంరక్షణలో లోపాలు, స్థానిక సంస్థల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వంటి కారణాలు ఈ సమస్యను పెంచుతున్నాయి.

**ఫెన్సింగ్, టెక్నాలజీ వినియోగం అవసరం**

జాతీయ రహదారుల వెంట ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ, హెచ్చరిక వ్యవస్థలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకుంటే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అదేవిధంగా, రహదారుల పక్కన పశువులకు ప్రత్యేక మార్గాలు, నీటి వనరులు ఏర్పాటు చేస్తే అవి రహదారులపైకి వచ్చే అవకాశాలు తగ్గుతాయని భావిస్తున్నారు.

**భవిష్యత్ చర్యలపై దృష్టి**

సుప్రీంకోర్టు తాజా ఆదేశాల నేపథ్యంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా ఒకే విధమైన మార్గదర్శకాలు రూపొందించి అమలు చేస్తే రహదారి ప్రమాదాల సంఖ్య తగ్గే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తంగా, జాతీయ రహదారులపై పశువుల సంచారం ఒక చిన్న సమస్యగా కనిపించినా, అది పెద్ద ఎత్తున ప్రాణనష్టానికి దారి తీస్తోందని సుప్రీంకోర్టు స్పష్టంగా తెలియజేసింది. ప్రజల ప్రాణ భద్రత, మూగజీవాల రక్షణ రెండింటినీ సమన్వయం చేస్తూ సమగ్ర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం తన వ్యాఖ్యల ద్వారా ప్రభుత్వాలకు స్పష్టమైన సందేశం ఇచ్చింది.



# అక్రమ మొరం తవ్వకాలపై టాస్క్‌ఫోర్స్ పంజా

- మూడు టిప్పర్లు, రెండు జేసీబీలు స్వాధీనం

**నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

నిజామాబాద్ జిల్లాలో అక్రమ మొరం తవ్వకాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. నందిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుగుట్ట వెనుక భాగంలో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న తవ్వకాలపై సీసీఎస్ పోలీసులు సోమవారం మెరుపుదాడి నిర్వహించారు. జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టారు. అక్రమంగా మొరం తరలిస్తున్న 3 టిప్పర్లు, 2 జేసీబీలు, ఒక ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వాహనాలను తదుపరి చర్యల నిమిత్తం నందిపేట పోలీసులకు అప్పగించారు. ప్రభుత్వ సంపదను కొల్లగొడుతూ అక్రమ తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.



# కమ్మర్‌పల్లిలో బీజేపీ ఆవిర్భావ వేడుకలు

**నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి ఆదేశాల మేరకు.. మండల అధ్యక్షుడు బద్దం రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ గద్దె వద్ద జెండా ఆవిష్కరణ చేపట్టారు. శక్తి కేంద్ర ఇంచార్జ్ పోల్కం నవీన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం భారత్ మాతాకీ జై, మల్లికార్జున్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు గణేష్, నాయకులు చింత ప్రవీణ్, బోగ రామస్వామి, శ్రీరాముల శ్రవణ్ కుమార్, మనోహర్, రాజేందర్, భాజన్న తదితరులు పాల్గొన్నారు.



# జాతర్లలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

**బజార్ హత్నూర్, ఏప్రిల్ 06:(డిడి 9వార్త న్యూస్ ):**

భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజు బజార్ హత్నూర్ మండలం లో మండల అధ్యక్షుని అధ్వర్యంలో జాతర్లలో & సర్పంచ్,బజార్హత్నూర్ బూత్ అధ్యక్షులు జాడే బలిరామ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి మండలం అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంటే దేశ ప్రజల జీవనాడిగా పుట్టిందని,బిజెపి అంటే పత్రికల నుండి,టీవీ చానల్ల చమక్ నుంచి,ట్విట్టర్ హ్యాండిల్ నుంచి,యూట్యూబ్ ఛానల్ నుంచి పుట్టినటువంటి పార్టీకాదన్నారు. బిజెపికార్యకర్తలత్యాగాల,తపస్సుల నుంచి పుట్టినటువంటి పార్టీ.బిజెపి క్షేత్రస్థాయిలో పనిచేసి ముందుకు కొనసాగిందన్నారు.పల్లెటూర్లలో ఉన్న పొలాల మధ్యల పేద ప్రజల మధ్య భుజంతో భుజం తట్టి ఆక్రందనల మధ్యల ముందుకు కొనసాగిందని తెలిపారు.అంత్యోదయ సిద్ధాంతాన్ని భుజాన వేసుకుని చిట్టచివరి పేదవారి వరకు ప్రభుత్వ ఫలాలు చేరాలని కాంక్షించిన గొప్ప పార్టీలో నేను కార్యకర్తగా పని చే స్తు న్నం దు కు గ ర్వ ప డు తు న్నా న ని అన్నారు.బిజెపిలో పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు,చట్ల సుఖదేవ్,నానం రమణ,సూది నందినర్సయ్య, జైవంత్ రావు,జాతర్ల సర్పంచ్ మాధవ్ మాజీ ఎంపీటీసీలు లక్ష్మణ్, ఈశ్వర్,రాజన్న, ముండే ఈశ్వర్ పార్టీ పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ లో ఫుడ్ సేఫ్టీ వాకథాన్

- శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి
- రాష్ట్రంలో ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం
- జలవిహార్ నుంచి హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వరకు వాకథాన్
- ఆరోగ్యపరిరక్షణలో ప్రజల భాగ్వస్వామ్యం అవసరం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం చేపట్టిన "ఆరోగ్య వారోత్సవాలు" ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన వాకథాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. శారీరకంగా ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగా దృఢంగా ఉండగలమని ఆయన స్పష్టం చేశారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా, పీవీ మార్గ్‌లోని జలవిహార్ నుంచి హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వరకు వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు, విద్యార్థులు, యువత, ఆరోగ్య సిబ్బంది హాజరయ్యారు.

మంత్రి దామోదర రాజనరసింహ వాకథాన్‌ను ప్రారంభించిన అనంతరం, పాల్గొన్న వారితో కలిసి జలవిహార్ నుంచి హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వరకు నడిచారు. ఈ సందర్భంగా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. శారీరక దృఢత్వం మాత్రమే కాదు, మానసిక స్థైర్యం కూడా మంచి ఆరోగ్యానికి మూలం అని ఆయన పేర్కొన్నారు.

**ప్రముఖుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య శాఖ సిబ్బంది కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు.

**ఆరోగ్య వారోత్సవాల ఉద్దేశ్యం**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ఆరోగ్య వారోత్సవాలు వారం రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

**ఈ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న ముఖ్య కార్యక్రమాలు:**

* ఆరోగ్య శిబిరాలు, ఉచిత వైద్య పరీక్షలు
* పోషకాహారం పై అవగాహన కార్యక్రమాలు
* వ్యాధుల నివారణపై ప్రచార కార్యక్రమాలు
* యోగా, ధ్యానం, ఫిట్‌నెస్ కార్యక్రమాలు
* పాఠశాలలు, కళాశాలల్లో ఆరోగ్య అవగాహన సదస్సులు

**"వ్యాయామం జీవనశైలిలో భాగం కావాలి" – మంత్రి**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో మార్పులు రావడంతో అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాయామం లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి వంటి కారణాలతో చిన్న వయసులోనే వ్యాధులు పెరుగుతున్నాయని అన్నారు.

ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో కనీసం కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలని ఆయన సూచించారు. నడక, యోగా, జాగింగ్ వంటి సాధారణ వ్యాయామాలే మన ఆరోగ్యాన్ని కాపాడగలవని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత శారీరక దృఢత్వంపై దృష్టి పెట్టాలని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు.

**ప్రజల్లో స్పందన**

వాకథాన్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆరోగ్యంపై తమ చైతన్యాన్ని చాటుకున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. పాల్గొన్న పలువురు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం మంచి ప్రారంభమని పేర్కొన్నారు.


**భవిష్యత్ కార్యాచరణ**

ఆరోగ్య రంగంలో మరిన్ని సంస్కరణలు తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పలు కొత్త పథకాలు అమలు చేయనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

అదేవిధంగా, ప్రజల్లో ఆరోగ్యంపై నిరంతర అవగాహన కల్పించేందుకు ఈ తరహా కార్యక్రమాలను తరచూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరోగ్యాన్ని వ్యక్తిగత బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**సమగ్ర సందేశం**

మొత్తంగా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య వారోత్సవాలు ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఒక కీలక కార్యక్రమంగా నిలుస్తున్నాయి. శారీరక, మానసిక ఆరోగ్యాల మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తు చేస్తూ మంత్రి ఇచ్చిన సందేశం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, వ్యాయామాన్ని రోజువారీ జీవితంలో భాగం చేసుకుంటేనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమనే సందేశంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతోంది.



# సీఎం విజయన్ ఏమైనా దైవాంశ సంభూతుడా?

- రాహుల్ గాంధీ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పై తీవ్ర విమర్శలు
- విజయన్ పాలనలో అహంకారం కనిపిస్తున్నదని అన్నారు
- త్రిస్సూర్ ఎన్నికల ప్రచార సభలో బీజేపీ–వామపక్షాల (ఎల్డీఎఫ్) మధ్య రహస్య అవగాహన ఉందని సంచలన ఆరోపణలు
- ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలపై కేంద్ర ఏజెన్సీలు చర్యలు తీసుకున్నా, విజయన్‌పై ప్రశ్నలు లేకపోవడం పై అవగాహన
- శబరిమల స్మగ్లింగ్ వ్యవహారం మరియు మతపరమైన ప్రసంగాలపై మోదీ మౌనం ఉండడాన్ని రాహుల్ ప్రశ్నించారు
- వామపక్షాలకు సహాయం చేసేందుకు కేంద్రం ఇలా వ్యవహరిస్తోందని ఆరోపణ

**నేషనల్‌బ్యూరో, (డిడి9 వార్త):**



కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. విజయన్ ఏమీ దైవాంశ సంభూతుడు కాదని, ఆయన పాలనలో అహంకారం కనిపిస్తోందని అన్నారు. త్రిస్సూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన రాహుల్.. కేరళలో బీజేపీ, వామపక్షాల (ఎల్డీఎఫ్) మధ్య రహస్య అవగాహన ఉందని సంచలన ఆరోపణలు చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీని విమర్శించినందుకు తనపై కేంద్ర ఏజెన్సీలు చర్యలు తీసుకున్నాయని, కానీ సీఎం విజయన్‌ను గానీ, ఆయన కుటుంబాన్ని గానీ ఎందుకు ప్రశ్నించడం లేదని రాహుల్ నిలదీశారు. ఈ పరిణామం బీజేపీ, లెఫ్ట్ నేతల మధ్య ఉన్న రాజకీయ ఒప్పందాన్ని బలపరుస్తోందని పేర్కొన్నారు. కేరళ పర్యటనల్లో ప్రధాని మోదీ మతపరమైన అంశాలు మాట్లాడతారని, కానీ శబరిమల స్మగ్లింగ్ వ్యవహారంపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. వామపక్షాలకు సహాయం చేసేందుకే మోదీ ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రవ్యాప్తంగా కేవలం విజయన్ ఫొటోలతో ఉన్న పోస్టర్లను ప్రస్తావిస్తూ, పాలన అంతా ఒక్కరే చేస్తున్నారనే అభిప్రాయాన్ని కల్పించడం రాజకీయ అహంకారమని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ తరహా ఏకవ్యక్తి నాయకత్వం ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, అసోం సీఎం హిమంత బిశ్వ శర్మల పాలనలో కనిపిస్తుందని అన్నారు.కేరళలో పాలన సాగించేందుకు విజయన్ ఒక్కరే సమర్థుడని ప్రచారం చేసుకోవడం ప్రజలను అవమానించడమేనని రాహుల్ అన్నారు. వినయం, ప్రజల సానుభూతి ఉన్న ఎందరో నాయకులు రాష్ట్రంలో ఉన్నారని, ప్రజాస్వామ్య నాయకత్వానికి అణకువ అవసరమని హితవు పలికారు. కేరళలో అసలైన పోరాటం యూడీఎఫ్‌కు, బీజేపీఎల్‌డీఎఫ్ కూటమికి మధ్యేనని ఆయన స్పష్టం చేశారు.

# చౌట్‌పల్లిలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

**నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

కమ్మర్‌పల్లి మండల పరిధిలోని చౌట్‌పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ 46వ స్థాపన దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. శక్తి కేంద్రం ఇంచార్జి పుప్పాల నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సతీష్, పుప్పాల లక్ష్మీనారాయణ, ఇట్టాంపేట రాజేష్, పెంట నర్సయ్య, పెద్ది రిశ్వంత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు



# మక్కా మరియు జొన్న కొనుగోలు కేంద్రం మర్లపల్లి నందు ఏర్పడు చేయాలని గౌరవ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి వినతి పత్రము

**ఆదిలాబాద్ జిల్లా, ఏప్రిల్ 06(డి డి 9 వార్త ):-**

బోథ్,మక్కా , జొన్న కొనుగోలు కేంద్రం మర్లపల్లి నందు ఏర్పడు చేయాలని గౌరవ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి వినతి పత్రము.ఇవ్వడం జరిగింది దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కొనుగోలు కేంద్రము ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచులు రాథోడ్ శిలాభాయి అంబాజి, జాదవ్ రూప్ చంద్,రవిందర్ రాథోడ్, రవిందర్ జాదవ్,మాజీ సర్పంచ్ దేవేందర్,రాము రాథోడ్, మరియు సంజీవ్ పటేల్ రైతులు పాల్గొన్నారు.



# "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" బహిరంగసభ

- మేము పాలకులం కాదు ప్రజా సేవకులం
- ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : డిడి9 వార్త న్యూస్**







ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని పిప్పిరి గ్రామమలో ఏర్పాటు చేసిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతేక ద్రుష్టి తో ఉందని అన్నారు ఎర్రబస్సు రాని ప్రాంతనికి హెయిర్ బస్సు తీసుకొస్తున్నామని అన్నారు అన్నాడు పీసీసీ అధ్యక్షుడిగా నిర్మల్ లో నిరసన తెలిపినా, ఇంద్రవెల్లి దండోరా పెట్టినా... భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నిర్వహించినా ప్రజా సమస్యల పరిష్కారించాలనే ఆలోచనల తో జల్ జంగల్ నినాదంతో పోరాట స్ఫూర్తిని చాటిన కొమురం భీమ్ గడ్డ ఇదిఅభివృద్ధికి నోచుకోని ఆదిలాబాద్ ను పాలమూరు జిల్లాతో సమానంగా అభివృద్ధి చేయాలని ప్రేం సాగర్ రావు అనేవారు ఆమాట కోసం ధైర్యం భయంగా మారి.. భయం పోరాటంగా మారి ఉక్కు సంకల్పంతో ఆనాడు పోరాటం కొనసాగించాం ఎన్ని కేసులు పెట్టినా కోట్లాడి ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చాం ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అభివృద్ధి విషయంలో అందరినీ కలుపుకుని ముందుకు వెళతాం అందుకే పార్టీలకు అతీతంగా ఈ సభలు ఆహ్వానించాం గత పదేళ్లలో తెలంగాణలో ఇలాంటి సంప్రదాయం ఎప్పుడైనా చూశారా? ఈ సంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలి అభివృద్ధికి కలిసి వచ్చిన మిత్రులకు అభినందనలు తెలియజేస్తున్నాఇక్కడ కాంగ్రెస్ శాసనసభ్యులు లేకపోయినా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు చేశాం మా ఎమ్మెల్యేలు లేకపోయినా ప్రజలు నష్టపోకూడదని అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్నాం కాంగ్రెస్ కు ఓటు వేస్తేనే అభివృద్ధి చేస్తామని మేం ఎప్పుడూ అనలేదు మేం పార్టీలు చూడలేదు.. ప్రజల కష్టాలు చూసి సంక్షేమ అమలు చేస్తున్నాం ఆడబిడ్డలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం పది వేల కోట్లు మా ఆడబిడ్డల ఉచిత ప్రయాణానికి ఖర్చు చేశాం పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం రూ. 22,500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాంఇప్పటి వరకు దాదాపు రూ. 5400 కోట్లు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే పేదల ఖాతాల్లో వేశామని ధైర్యంగా చెబుతున్నా ఏనాడైనా గత ప్రభుత్వం ఇలాంటి ఆలోచన చేసిందా సన్నబియ్యం తో పేదల కడుపు నింపాలని ఎప్పుడైనా ఆలోచన చేశారా ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 3 కోట్ల 17 లక్షల తెలంగాణ బిడ్డలకు సన్నబియ్యం అందిస్తున్నాం దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సన్నబియ్యం అందిస్తున్నాం ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ఆడబిడ్డలను ప్రోత్సహిస్తున్నాం మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్తత్తుల మార్కెటింగ్ కు హైటెక్ సిటీలో షాపులను కేటాయించాం ఈ వేదికగా మాట ఇస్తున్నా పెండింగ్ లో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడమే కాదు తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తాం ఆదిలాబాద్ కు సాగునీరు ఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది ఎర్రబస్సు తిరగడమే కష్టమైన ఈ ప్రాంతంలో కేంద్రంతో మాట్లాడి ఎయిర్ పోర్ట్ మంజూరు చేయించాం త్వరలోనే.. వీలైతే జూన్ 2 నాటికి ఆదిలాబాద్ లో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి శిలాఫలకం వేసే బాధ్యత తీసుకుంటాం ఆదిలాబాద్ ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం ఇందుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోంది ఆదిలాబాద్ లో యూనివర్సిటీకి సంబంధించి భూసేకరణ చేపట్టాం త్వరలోనే ఆదిలాబాద్ లో యూనివర్సిటీ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తాం బాసర జ్ఞాన సరస్వతీ ఆలయ అభివృద్ధికి రూ.225 కోట్లు మంజూరు చేశాం ఆలయ అభివృద్ధికి అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తాం. ప్రేం సాగర్ రావు అభ్యర్థన మేరకు గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం ఆదిలాబాద్ జిల్లాకు ఏమేం కావాలో అంచనాలు సిద్ధం చేస్తున్నాం ప్రతీ రెండు నెలలకోసారి ఈ జిల్లాకు వస్తూనే ఉంటా నిధులు తెస్తూనే ఉంటాం.. పేదల కళ్ళల్లో ఆనందం చూడాలనేది మా ప్రయత్నం అని అన్నారు.



## బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వినతులు

**ఆదిలాబాద్ జిల్లా, ఏప్రిల్ 06(డి డి 9 వార్త ):-**








పిప్పిరి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు బోథ్ నియోజకవర్గానికి ₹200 కోట్ల యంగ్ ఇండియా స్కూల్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ATC), పిప్రి, తేజాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు సమస్యలను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

☐ బోథ్‌లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు దగ్గర చేయాలని

☐ బుగ్గారం, సుంకిడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల తో పాటు 22 కొత్త చెరువుల నిర్మాణం, 18 చెరువులకు మరమ్మతులతో పాటు 23 చెక్ డ్యాంల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, మరియు దహేగాం ప్రాజెక్ట్ నిర్వాసితులైన 200 కుటుంబాలకు పునరావాసం కింద ఇళ్ల స్థలాల తో పాటు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.

బోథ్ సెంట్రల్ లైటింగ్,రింగ్ రోడ్డు కోసం - 43 కోట్లు కేటాయించాలని,

ఇచ్చోడ - సిరికొండ డబుల్ రోడ్డు,

సిరిచేల్మ పులగం పండ్రి

భరంపూర్ - మోర్కండి,

జందాపూర్ కరంజి రోడ్డు

నిలిచిపోయిన రోడ్డు పనులను పూర్తి చేసి కొత్త రోడ్లకు నిధులు కేటాయించాలని కోరారు

నేరడిగొండ, ఇచ్చోడ, బోథ్, తలమడుగు, సోనాల, భీంపూర్, సిరికొండ మండలాల్లో ఇంటిగ్రేటెడ్ ఆఫీసులు నిర్మించాలని కోరారు.

బోథ్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు

బోథ్ లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు

వ్యవసాయ రంగానికి సంబంధించి తలమడుగు మండలంలోని సుంకిడి లో మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయాలని, దీంతో తలమడుగు, తాంసి, బీంపూర్ మండలాల రైతులకు ప్రయోజనం జరుగుతుందని కోరారు.

వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఎకరాకు ₹10,000 వెంటనే ఇవ్వాలని కోరారు

జొన్న, మొక్కజొన్న పంటలను పరిమితులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అవసరమైతే కొనుగోలు కేంద్రాలను పెంచాలని విజ్ఞప్తి చేశారు.

ఇచ్చోడ PHCను 30 పడకల CHCగా అప్‌గ్రేడ్ చేయాలని

నియోజక వర్గానికి అదనంగా 2000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు

గిరివికాసం పథకంలో నిధులు పెంచాలని కోరారు

గ్రామాల అభివృద్ధి కోసం 20కోట్లు, రైతుల పొలాల కోసం వెళ్ళే రోడ్ల నిర్మాణానికి ₹20 కోట్లు మొత్తం 40 కోట్లు SDF నిధులు మంజూరు చేయాలని కోరారు

కుంటాల, గాయత్రి, పొచ్చెర, కనకాయి జలపాతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు.

సిరిచెల్మ మల్లికార్జున స్వామి దేవాలయం, భరంపూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

ఇచ్చోడలో షాదిఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

అటవీ అనుమతుల కారణంగా నిలిచిపోయిన రోడ్లకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని కూడా కోరారు.

మధుర (లబానా/బంజారా) వర్గాన్ని ST జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ అన్ని అంశాలను ముఖ్యమంత్రి గారికి వినతిపత్రం రూపంలో సమర్పించినట్లు తెలిపారు.



## హస కొత్తూరు పాఠశాలలో యాంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు

**నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడడమే లక్ష్యంగా కమ్మర్ పల్లి మండలం హస కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కమ్మర్‌పల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి రహిత గ్రామంగా హస కొత్తూరును తీర్చిదిద్దడంలో విద్యార్థులు, యువత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కూడిన యాంటీ డ్రగ్ కమిటీని ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులు పాఠశాల ప్రాంగణంతో పాటు పరిసరాల్లోని అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేదంలో ఘనంగా జాయ్ ఆఫ్ పేరెంటింగ్ సమావేశం.

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ ఏప్రిల్ 06(డి డి 9):-**



స్థానిక బోథ్ మండలంలోని వేదం పాఠశాల జాయ్ అఫ్ పేరెంటింగ్ సమావేశం పరిచయ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల అకాడమిక్ ప్రగతి తో పాటు వారి మానసిక ఆరోగ్యం మరియు ప్రవర్తన వికాసానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థుల సమగ్ర వికాసం కోసం పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య సోమవారం నాడు ఉదయం 10:30 గంటలకు ఒక ప్రత్యేక సమావేశం మరియు కౌన్సిలింగ్ వర్క్ షాప్ ఏర్పాటు చేసి ప్రముఖ మనస్తత్వ వేత్త అయిన శ్రీహరి తిరునగరి సార్ నేరుగా తల్లిదండ్రులతో ముచ్చటించారు. ముఖ్యంగా ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లలు ఎదుర్కొంటున్న ఒత్తిడి, పరీక్షల భయం, ప్రవర్తన మార్పు, మరియు లెర్నింగ్ స్కిల్స్ మెరుగుపరచడం వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. మరియు ప్రముఖ ఐఐటి వేత్త జే.యన్ ఆర్. ప్రసాద్. (అకాడమిక్ హెడ్ వారాహి అకాడమిక్ సొల్యూషన్స్ ) ఐఐటి, జేఈఈ, మరియు ఒలంపియాడ్స్ వంటి పోటీ పరీక్షలకు చిన్న వయసు నుంచి పునాదిని బలోపేతం చేస్తుందని ఇది గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, మరియు జీవ శాస్త్రంలో లోతైన అవగాహనను సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తుందని వివరించారు. ఇటువంటి కార్యక్రమం బోథ్ మండలంలోని మొదటిసారి నిర్వహించారని మరియు ఇటువంటి కార్యక్రమం ద్వారా మాకు మా యొక్క పిల్లల భవిష్యత్తుకు చాలా ఉపయోగపడుతుందని నిర్వహించిన వేదం పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఇంతే కాకుండా ఈ కార్యక్రమంలో లక్కీ డిప్ అనేది నిర్వహించి. వాటి ద్వారా తల్లిదండ్రులను ఎన్నుకొని వారికి బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బాధితులకు భరోసా.. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని ఉప్లూర్ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ అన్నారు. సోమవారం కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సహాయనిధి చెక్కులను ఆయన అందజేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు ఈ నిధులు ఎంతో ఊరటనిస్తాయని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామానికి చెందిన అంగరి రమేష్‌కు రూ.22 వేలు, సోమా చిన్న బాజన్నకు రూ.48 వేలు, పూజారి పెద్ద రాజన్నకు రూ.22 వేలు, క్యాతం ప్రతాప్‌కు రూ.12 వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ చెక్కుల మంజూరుకు సహకరించిన బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి బస వేణుగోపాల్ యాదవ్‌లకు సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కురి ముత్యం, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఏలేటి మోహన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేష్, సాదుల్లా, క్రాంతి, శివరాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






## మెరుగైన విద్యకు.. ప్రభుత్వ బడులే చిరునామా

**నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు, నాణ్యమైన విద్య అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారీ బడుల్లోనే చేర్పించాలని కోన సముందర్ సర్పంచ్ బెజ్జారాపు రాకేష్ పిలుపునిచ్చారు. సోమవారం కమ్మర్ పల్లి మండలంలోని కోన సముందర్ పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల సంయుక్త ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల నుంచి ప్రారంభమైన విద్యార్థుల ర్యాలీ గ్రామ పురవీధుల గుండా సాగింది. ప్రభుత్వ బడిలో చేరుదాం ఉజ్వల భవిష్యత్తును పొందుదాం అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు గ్రామస్థులను ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మధుపాల్, భారతి మాట్లాడుతూ.. పిల్లలను బడిలో చేర్పించడం తల్లిదండ్రుల వంతు అయితే, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దడం తమ బాధ్యతని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, పౌష్టికరమైన మధ్యాహ్న భోజనంతో పాటు అటల్ టింకరింగ్ ల్యాబ్, స్మార్ట్ డిజిటల్ తరగతులు, కంప్యూటర్ శిక్షణ, లైబ్రరీ, యోగా మరియు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభిస్తున్నామని, మూడు ఏళ్లు నిండిన పిల్లలను బడిలో చేర్పించాలని ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాజేశ్వర్ కోరారు. అనంతరం సర్పంచ్ రాకేష్ మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన బోధన అందుతోందని, ప్రైవేటు పాఠశాలల వ్యామోహంలో పడి ఆర్థికంగా నష్టపోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పీఈటీ రమేష్, ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, రాజశేఖర్, జ్ఞానేశ్వర్, మనోహర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి: పోలీస్ కమిషనర్

**నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నేరుగా బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి మొత్తం 32 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం సీపీ వెంటనే సంబంధిత స్టేషన్ల ఎస్ఐలు, సీఐలతో ఫోన్‌లో మాట్లాడారు. ఆయా కేసుల స్థితిగతులను అడిగి తెలుసుకుంటూ, చట్టప్రకారం బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీసులు ప్రజలకు మరింత చేరువయ్యేందుకే ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి మధ్యవర్తులు, పైరవీకారుల ప్రమేయం లేకుండా ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చు. పారదర్శకమైన సేవలు అందించడమే మా లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## వారమంతా వైద్య సేవలే.. యంత్రాంగం సన్నద్ధం

**నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో సోమవారం నుంచి ఆరోగ్య వారోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు.. ఏప్రిల్ 6 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమాలపై అదనపు కలెక్టర్ దిలీప్ సోమవారం సమీక్ష నిర్వహించారు. జిల్లా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ఒక ప్రత్యేక అంశంపై కార్యక్రమాలు ఉంటాయని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ బి.రాజశ్రీ వివరించారు. వారోత్సవాల్లో భాగంగా తొలిరోజు సోమవారం ఆహార భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించడంతో పాటు ఐడీఓసీలో ఉద్యోగులకు జీవనశైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేపట్టారు. రెండో రోజైన ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా దుబ్బ పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద ర్యాలీ, ఐడీఓసీలో అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 8న సురక్షిత మాతృత్వంపై గర్భిణులు, బాలింతలకు జిల్లా స్థాయిలో వర్క్‌షాప్ ఏర్పాటు చేసి మాతా శిశు మరణాల తగ్గింపుపై చైతన్యం కల్పిస్తారు. ఏప్రిల్ 9న హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పిస్తూనే కేంద్ర కారాగారంలోని ఖైదీలకు, ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక పరీక్షలు చేస్తారు. ఏప్రిల్ 10న ఆయుష్ ఆధ్వర్యంలో హోమియోపతి, ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని కోటగల్లిలో యోగా శిక్షణ, హోమియో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తారు. చివరి రోజైన ఏప్రిల్ 11న ఔషధాల నాణ్యత, నియంత్రణపై అవగాహన కార్యక్రమాలతో ఈ వారోత్సవాలు ముగుస్తాయి. ఈ సమావేశంలో డీఆర్డీవో సాయ గౌడ్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ తిరుపతిరావు మరియు ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.







# ఉద్యోగుల ఆరోగ్యమే లక్ష్యం : కలెక్టర్ ఇలా త్రిపాఠి

- **ఐడీఓసీలో రెండు రోజుల వైద్య శిబిరం ప్రారంభం**

**నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడిలో పడి తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన రెండు రోజుల జీవనశైలి వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఐడీఓసీలోని సుమారు 800 మంది ఉద్యోగులకు ఈ నెల 6, 7 తేదీల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ బి.రాజశ్రీ పర్యవేక్షణలో నాలుగు వైద్య బృందాలు ఈ శిబిరాన్ని నిర్వహించాయి. మొదటి రోజు మొత్తం 206 మంది ఉద్యోగులకు 121 మంది పురుషులు, 85 మంది మహిళలు పరీక్షలు చేయగా.. దిగ్భ్రాంతికర విషయాలు వెలుగుచూశాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా కొత్తగా 11 మందిలో రక్తపోటు, 8 మందిలో మధుమేహం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఉన్నత వైద్య సేవల కోసం రిఫర్ చేశారు. మొబైల్ ఎక్స్‌రే యంత్రం ద్వారా నిర్వహించిన తనిఖీల్లో నలుగురు ఉద్యోగులకు క్షయ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. ప్రతి ఉద్యోగి తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారి నుంచి తప్పించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. మనం తీసుకునే ఆహారమే మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. చక్కని పోషకాహారం, సిరిధాన్యాలు మరియు గానుగ నూనెలను వాడటం అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు.



ఈ సందర్భంగా ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మిల్లెట్ మేళాను ఆమె సందర్శించి, సిరిధాన్యాల విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు వైద్యాధికారిణి డాక్టర్ దేవి నాగేశ్వరి, ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకన్న, డీఎస్ఓ డాక్టర్ వెంకటేష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అశ్విని, పలువురు ప్రోగ్రాం అధికారులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## వేముగల్లు–భీంగల్ లయన్స్ క్లబ్‌కు అరుదైన గౌరవం

- **డిస్ట్రిక్ట్ కన్వెన్షన్‌లో ఫోటో ఎగ్జిబిషన్ ప్రథమ బహుమతి కైవసం**

**నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన దిల్ సే డిస్ట్రిక్ట్ కన్వెన్షన్‌లో వేముగల్లు-భీంగల్ లయన్స్ క్లబ్ సత్తా చాటింది. క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలకు సంబంధించిన బెస్ట్ ఆక్టివిటీస్ ఫోటో ఎగ్జిబిషన్ విభాగంలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతిని సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. కన్వెన్షన్ హాల్‌లో ప్రదర్శించిన క్లబ్ సేవా చిత్రపటాలు ప్రతినిధులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ లైన్ డాక్టర్ పురందర్ మాట్లాడుతూ.. ఈ విజయం క్లబ్ సభ్యులందరి ఐకమత్యం, కృషి మరియు నిరంతర సేవాభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి సామాజిక సేవా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడం వల్లే ఈ అరుదైన గౌరవం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. లభించిన ఈ అవార్డు తమ క్లబ్ సభ్యుల శ్రమకు లభించిన గుర్తింపు అని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి క్లబ్ పేరును నిలబెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. క్లబ్ విజయానికి సహకరించిన ప్రతి ఒక్క సభ్యునికి ఆయన ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.




## అక్రిడిటేషన్ గడువు ఈనెల 15 వరకు పెంపు

**బజార్హత్నూర్--డిడి 9వార్త :**

అర్హులైన జర్నలిస్టులు మీడియా అక్రిడిటేషన్ కార్డుల దరఖాస్తు చేసుకోవడానికి నేటితో ముగియనున్న గడువు తేదీని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పెంచింది. ఏప్రిల్ 15వ తేదీ వరకు పొడగిస్తున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని వినియోగించాలని అధికారులు కోరారు.

## మామ, బామ్మర్దిని చంపిన నిందితుడికి జీవిత ఖైదు

- **డబ్బుల గొడవతో ఘాతుకం..**
- **డిచ్‌పల్లి కేసులో కోర్టు సంచలన తీర్పు**
- **సిబ్బంది చాకచక్యాన్ని అభినందించిన సీపీ సాయి చైతన్య**




**నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

అడ్డా కూలీల మధ్య తలెత్తిన చిన్నపాటి డబ్బుల గొడవ ఇద్దరి ప్రాణాలను బలితీసుకోగా.. ఆ దారుణానికి ఒడిగట్టిన నిందితుడికి జిల్లా కోర్టు జీవిత ఖైదు విధిస్తూ సోమవారం తుది తీర్పు వెలువరించింది. డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదేళ్ల క్రితం జరిగిన ఈ జంట హత్యల కేసులో నిందితుడికి శిక్ష పడేలా సాక్ష్యాధారాలను పక్కాగా కోర్టు ముందు ఉంచిన పోలీసులను జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రత్యేకంగా అభినందించారు. 2021, ఆగస్టు 14న డిచ్‌పల్లి మండల కేంద్రంలో మామ, అల్లుడు, బామ్మర్ది ముగ్గురు కలిసి అడ్డా కూలీలుగా పనికి వెళ్లారు. సాయంత్రం పని ముగిశాక కూలీ డబ్బులు పంచుకునే క్రమంలో వారి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ గొడవ కాస్తా ముదరడంతో ఆగ్రహానికి గురైన నిందితుడు (అల్లుడు), అక్కడే ఉన్న కత్తులు నూరే ఆకురాయి మరియు చాకుతో తన మామ, బామ్మర్దిపై అతి దారుణంగా దాడి చేసి హతమార్చాడు. అప్పట్లో సీఐ రఘునాథ్ ఈ కేసు విచారణను ప్రారంభించగా, ప్రస్తుత సీఐ వినోద్ రెడ్డి కేసును అత్యంత పరిపక్వతతో ముందుకు తీసుకెళ్లారు. నేరం చేసిన అనంతరం నిందితుడు కర్ణాటకకు పారిపోగా, సాంకేతిక పరిజ్ఞానంతో అతని ఆచూకీ కనిపెట్టి అరెస్టు చేశారు. పక్కాగా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా జడ్జి జి.వి.ఎన్. భారతలక్ష్మి, నిందితుడిపై నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదు మరియు రూ. 2వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడు నెలల అదనపు జైలు శిక్ష అనుభవించాలని స్పష్టం చేశారు. ఈ కేసులో నేరస్తుడికి శిక్ష పడేలా చురుకైన పాత్ర పోషించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రాజేశ్వర్, డిచ్‌పల్లి సీఐ వినోద్ రెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై గోవింద్, హెడ్ కానిస్టేబుల్ కిషన్ తదితరులను సీపీ ప్రశంసించారు. నేరస్తులకు శిక్ష పడటం ద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందని, వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే..

- **భీమ్‌గల్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష, రూ. 20 వేల జరిమానా**

**నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరిస్తున్నా కొందరిలో మార్పు రావడం లేదు. భీమ్‌గల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ నలుగురు వ్యక్తులకు ఆర్మూర్ కోర్టు సోమవారం కఠిన శిక్షలు ఖరారు చేసింది. పోలీసులకు పట్టుబడ్డ నలుగురిని ఆర్మూర్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున మొత్తం రూ. 20 వేలు జరిమానా విధించారు. మిగిలిన ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఇందులో దండ్ల గంగాధర్‌కు నాలుగు రోజులు, గుగ్లోత్ హనుమంతుకు వారం రోజుల జైలు శిక్ష పడింది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని ఈ సందర్భంగా భీమ్‌గల్ ఎస్సై పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.



## కల్దుర్కిలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బోధన్, నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

క్రమశిక్షణే ఆయుధంగా.. దేశ సేవయే లక్ష్యంగా ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ 46వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో సోమవారం వేడుకలు అంబరాన్నంటాయి. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఒకచోట చేరి కమలం జెండాను రెపరెపలాడిస్తూ గ్రామ పురవీధుల్లో జై భారత్ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు సిర్పా సుదర్శన్ మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్తను సైతం ఉన్నత శిఖరాలకు చేర్చే ఏకైక పార్టీ బీజేపీ అని కొనియాడారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేసేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతిని ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ వేడుకల్లో జనరల్ సెక్రెటరీ జంగం వెంకటేష్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, న్యాలం శ్రీనివాస్, రాజన్న, సిరిగిరి అశోక్, గంగా కిషన్, ఆలూరి అశోక్ పటేల్, చాందు, బీజేపీ వార్డు సభ్యులు యోగిత, భావన, అనిత, రామ్, మహేష్‌తో పాటు బూత్ అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్తులు హాజరయ్యారు.





## మెనూ ప్రకారం భోజనం అందించాలి: ఎంపీడీవో హెచ్. శ్రీనివాస్

**బోధన్, నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**


ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని, నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలని ఎంపీడీవో హెచ్. శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం సాలూర మండల పరిధిలోని హున్స గ్రామంలో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో.. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూశారు. ఆహారం నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని వంట ఏజెన్సీలను హెచ్చరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య పనుల తీరును, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో వీధులు, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పంచాయతీ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలందించడంలో సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామ, అంగన్‌వాడీ టీచర్లు రాధ, కమల మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## బొమ్మల విజయ్ కు దళిత రత్న అవార్డు!!

**(డీడీ9 వార్త)**

సాంఘిక సామాజిక వివక్షకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలు మాల మహానాడు కోసం విశేష సేవలు చేసి గుర్తింపు పొందిన మాల మహానాడు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మల విజయ్ కుమార్ దళిత రత్న అవార్డు దక్కించుకున్నారు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన మహనీయుల జయంతి సందర్భంగా ఈ అవార్డు ఇచ్చారు ఈ దళితరత్న అవార్డుకి కృషి చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య గారికి మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎల్లేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు.




## మైనర్ అమ్మాయి పై అత్యాచార యత్నం చేసిన నిందితుడు అరెస్టు.

- **అత్యాచారయత్నం కేసులో అదుపులో నిందితుడు, నిందితుడి పై చట్టపరమైన చర్యలు తప్పవు**
- **సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా దుష్ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు**
- **నిందితునిపై బోథ్ పోలీస్ స్టేషన్లో కిడ్నాప్, పోక్సో కేసు నమోదు**
- **అదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ ఏప్రిల్ 06(డి డి 9)**

బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం జరిగిన అత్యాచారయత్నం కేసులో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ, సోమవారం సాయంత్రం సమయంలో బోథ్ లోని మైనర్ అమ్మాయిని కిడ్నాప్ చేసి అత్యాచారయత్నం చేసిన నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. నిందితునిపై కిడ్నాప్, పోక్సో మరియు అత్యాచార కేసులు నమోదు చేయబడినట్లు తెలిపారు. నిందితునిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని ఎలాంటి నిరసనలకు, ర్యాలీలకు, ధర్నాలకు అనుమతులు లేవని తెలిపారు. సోషల్ మీడియా పై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని తెలిపారు. 30 పోలీస్ ఆక్ట్ ఉల్లంఘన జరిగితే వారిపై చర్యలు తప్పవన్నారు. ఎలాంటి సమస్యలకైనా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని సామరస్యతతో చట్ట ప్రకారం పోలీసులు నిందితులపై చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని, తప్పు చేసిన వారు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని తెలియజేశారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే ప్రయత్నం చేయవద్దని, శాంతిభద్రతల సమస్యలు తలెత్తేల ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



## చిన్నారులకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరం: బోధన్ రూరల్ సీఐ

**బోధన్, నిజామాబాద్ జిల్లా 06 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

మైనర్లకు పొగాకు ఉత్పత్తులను విక్రయించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు హెచ్చరించారు. సోమవారం సాలూర మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు కిరాణా దుకాణాలు, జనరల్ స్టోర్స్ మరియు పాన్ షాపుల వద్ద పోలీసు సిబ్బందితో కలిసి అవగాహన పోస్టర్లను స్వయంగా అంటించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... 18 ఏళ్ల లోపు వయస్సు ఉన్న బాలబాలికలకు సిగరెట్లు, బీడీలు, గుట్కా లేదా ఇతర పొగాకు సంబంధిత ఉత్పత్తులను అమ్మడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ప్రతి వ్యాపారి తమ దుకాణం ముందు 18 సంవత్సరాల లోపు వారికి పొగాకు ఉత్పత్తులు అమ్మబడవు ఇది చట్టరీత్యా నేరం అనే బోర్డును వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడడమే లక్ష్యంగా జిల్లా పోలీసు యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన తెలిపారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మైనర్లకు పొగాకు విక్రయిస్తే కోట్పా చట్టంతో పాటు జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, లైసెన్సుల రద్దుకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది లింగం, గంగాధర్, శ్రావణ్ ఉన్నారు.





## నగర అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**గోదావరిఖని (డీడీ9 వార్త)**

రామగుండం నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నగర పాలక సంస్థ పాలకవర్గం చేస్తున్న ప్రయత్నానికి ప్రతి ఒక్కరు సహకరించాలని నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. ఈ మేరకు సోమవారం వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ చిదురాల నాగరాజు తో కలసి సోమవారం 52 వ డివిజన్ కాకతీయ నగర్ లో పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణం కొరకు తెప్పించిన కంకర , ఇసుక కుప్పలు రోజుల తరబడి రోడ్లపై చెల్లాచెదురుగా ఉండడంతో వాహనాలకు దారి లేకుండా ఇరుకుగా మారడంతో పాటు ప్రమాదాలకు గురువుతు న్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని అన్నారు. తన పర్యటనలో భాగంగా ఒకరి ఇంటి ముందు రోడ్డు మీద ఇసుక కుప్ప ఉండడం గమనించి వెంటనే తొలగించుకోవాల్సిందిగా సదరు ఇంటి యజమానికి హెచ్చరికలు జారీ చేశారు. అలాగే దుకాణయజమానులు తమ సామాగ్రి రోడ్డుపై కాకుండా తమ ఆవరణ లోపల ఉంచుకోవాలని సూచించారు. కాకతీయ నగర్ లో ఉన్న పెద్ద మురుగు నీటి కాలువ లో సుమారు కిలో మీటర్ పూడిక తొలగించడంతో పాటు కాలువలో పూడిక చేరకుండా ఉండడానికి చెత్త వేయకుండా సహకరించాలని కాలనీ వాసులను మేయర్ స్వయంగా అభ్యర్థించారు. రామగుండం నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలనే ఎం ఎల్ ఎ , నగర పాలక సంస్థ పాలక వర్గం చేస్తున్న ప్రయత్నానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఆయన వెంట పలువురు కార్పొరేటర్లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎ ఇ. జమీల్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , జవాన్ దయాకర్ తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి బ్యాట్మెంటన్ టోర్నమెంట్

- **ముగిసిన సంగారెడ్డి పోలీసుల జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్.**
- **ఆసాంతం హోరా, హోరీగా సాగిన టోర్నమెంట్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన క్రీడాకారులకు ఎస్పీ అభినందనలు**
- **విజేతలు బహుమతులను ప్రధానం చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**

**సంగారెడ్డి/ సంగారెడ్డి జిల్లా , (డీడీ9 వార్త)**

పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ తెలిజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, టోర్నమెంట్ ఆసాంతం హోరాహోరీగా సాగిందనీ, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో, ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారన్నారు. క్రీడలు పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు. గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు రెట్టించిన ఉత్సాహంతో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపాలని, ఓడిన వారు ఇది ఒక పాఠంగా భావించి, విజయానికై కృషి చేయాలని అన్నారు. ఇలాంటి క్రీడలు మరిన్ని నిర్వంచడం జరుగుతుందని, ఎస్.హెచ్.ఓ లు క్రీడాకారులను ప్రోత్సాహించాలని అన్నారు. టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను మునుముందు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఎస్పీ గారు మెడల్స్, పార్టీసిపేషన్ సర్టిఫికెట్ అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, నారాయణఖేడ్ డిఎస్పీ వెంకట్ రెడ్డి, ఎన్ 9 బాడ్మింటన్ కోర్ట్ ఓనర్ నాగరాజు, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఎస్ఐలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## కమల్ హాసన్‌కు రాని అదృష్టం నాకు వచ్చింది

కమల్ హాసన్ చేసినన్ని పాత్రలు సినీ చరిత్రలోనే ఎవరూ చేసి ఉండరని నటుడు జేడీ చక్రవర్తి అన్నారు. తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రలో కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గాయపడ్డ సింహం' మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో జేడీ చక్రవర్తి కీలకపాత్రలో నటించారు. ఈ సినిమా ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ తన పాత్ర గురించి చెప్పారు.

''నటులందరికీ కమల్ హాసన్ నటనే ఒక బెంచ్‌మార్క్. ఆయన చేసినన్ని పాత్రలు ప్రపంచ సినీ చరిత్రలో ఎవరూ ఇప్పటివరకూ చేయలేదు. ఇకపై కూడా ఆయన్ని బీట్ చేయడం కష్టమే. ఒక నటుడిగా నేను ఆయనకు ఏ విషయంలోనూ సరితూగను. ఆయనకు రాని అదృష్టం నాకు ఈ సినిమా రూపంలో దక్కింది. ఇందులో నాది అంత గొప్ప పాత్ర. చాలా వేరియేషన్స్ ఉంటాయి. ఇప్పటివరకూ కమల్ హాసన్ కూడా చేయని పాత్ర ఇది. కెరీర్‌లో చాలామందికి జయాపజయాలు ఉండొచ్చు. కానీ, ప్రతిఒక్కరికీ కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర ఒకటి ఉంటుంది. నాకు 'మనీ', 'అనగనగా ఒక రోజు' చిత్రాలు ఎప్పటికీ ప్రత్యేకమే. మళ్లీ చాలా ఏళ్ల తర్వాత ఆ సినిమాల్లో పోషించిన లాంటి పాత్ర వచ్చింది'' అని జేడీ చక్రవర్తి చెప్పారు. 'గాయపడ్డ సింహం'లో ఎంతోమంది దర్శకులు నటించారని ఇది దర్శకుల చిత్రమని ఆయన అన్నారు.



## ప్రేమ లేకపోతే అంతా శూన్యం అంటూ త్రిష ఎమోషనల్ పోస్ట్..

స్టార్ హీరోయిన్ త్రిష గత కొంతకాలంగా సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. తన వ్యక్తిగత జీవితంపై, ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలపై వస్తున్న వరుస పుకార్లతో వార్తల్లో నిలుస్తున్న ఈ చెన్నై అందం, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన కొన్ని పోస్ట్‌లు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. "ప్రేమ అనేది సర్వస్వం కాదు, కానీ అది లేకుండా అంతా శూన్యం" అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ పోస్ట్ చూసిన వారంతా ఆమె ఎవరితోనో ప్రేమలో ఉందని అందుకే ఇలాంటి పోస్ట్ పెట్టిందని అంటున్నారు. దీనితో పాటు ఆమె పంచుకున్న రెండు వీడియో కోట్స్ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. తాను ఇప్పుడు జీవితంలో ఒక కొత్త దశలోకి ప్రవేశించానని, అనవసరమైన వాదనలకు దూరంగా ఉండటమే తన ప్రస్తుత సూత్రమని ఆమె పేర్కొన్నారు. "జీవితంలో నేను ఇప్పుడు ఎవరితోనూ వాదించని స్థితిలో ఉన్నాను. ఒకవేళ మీరు ఏనుగు ఎగురుతుందని చెబితే.. అవును మీరు చెప్పింది నిజమే అని చిరునవ్వుతో ఒప్పేసుకుంటాను.

ఎందుకంటే మిమ్మల్ని ఒప్పించేంత ఓపిక, ఆసక్తి నాకు లేవు. సరైనదిగా నిరూపించుకోవడం కంటే మనశ్శాంతి చాలా విలువైనదని నేను నేర్చుకున్నాను. వివరణలు ఇవ్వడం కంటే మౌనంగా ఉండటమే మేలు. ప్రతి ఒక్కరూ మన శక్తిని పొందేందుకు అర్హులు కారు" అని త్రిష ఎంతో లోతైన అర్థం వచ్చేలా చెప్పుకొచ్చారు. ఎదుగుదల అంటే గట్టిగా అరవడం కాదని, కొన్నిసార్లు నిశ్శబ్దంగా ఉండటమే అని త్రిష అభిప్రాయపడ్డారు. "మనం ఇతరుల అభిప్రాయాలను లేదా వారి ప్రవర్తనను నియంత్రించలేము. మనం చేయగలిగిందల్లా మన జీవితాన్ని నిజాయితీగా గడపడమే. ఈరోజు నా వంతుగా నేను ఉత్తమంగా జీవించాను అని తృప్తిగా నిద్రపోగలిగితే చాలు. మన జుట్టు, ముఖం, గొంతు లేదా మనం చెప్పే విషయాలు నచ్చని వారు ఎప్పుడూ ఉంటారు.. మనం అందరినీ మెప్పించలేము" అంటూ తనపై విమర్శలు చేసేవారికి గట్టి కౌంటర్ ఇచ్చారు.



## నందమూరి హీరోతో కృతి శెట్టి రొమాన్స్..

సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా టాలీవుడ్‌లో 'హిట్ మెషీన్'గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి మన శంకర వరప్రసాద్ గారి సినిమాతో మెగా సక్సెస్ కొట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న ఈ డైరెక్టర్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే పనిలో పడ్డారు. విక్టరీ వెంకటేష్ – నందమూరి కల్యాణ్ రామ్‌లతో కలిసి ఆయన దర్శకత్వంలో తెరకెక్కబోతున్న సినిమాను స్టార్ట్ చేసే పనిలో ఆయన బిజీగా ఉన్నారు. ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రస్తుతం శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. అయితే ఈ మూవీలో హీరోయిన్స్‌గా నటించే అవకాశందో అనే దానిపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు జోరుగా ప్రచారంలో ఉన్నాయి. తాజాగా హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన 'లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. తన సినిమాలో హీరోయిన్ ఎవరు అనే దానిపై సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లకు చెక్ పెట్టాడు. తన మూవీలో నందమూరి హీరోకి జోడిగా కృతి శెట్టి నటిస్తున్నట్లు ఆయన అధికారికంగా చెప్పారు. ఇప్పుడు ఈ మల్టీస్టారర్ మూవీలో విక్టరీ వెంకటేష్‌కి జోడీగా ఏ భామ నటించబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే అభిమానుల్లో, సినిమా లవర్స్‌లో అంచనాలు భారీగా ఉన్నాయి. అనిల్ రావిపూడి సినిమా అంటే సంక్రాంతికి రావాల్సిందే అనే ట్రేడ్ మార్క్ సెట్ చేసిన ఈ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్.. ఇప్పుడు తన కొత్త సినిమాను కూడా 2027 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి కసరత్తు చేస్తున్నారు.



## దిల్ రాజు ఐడియా వలనే.. నాకు తెలుగులో ఇంత క్రేజ్ వచ్చింది

కోలీవుడ్ నుంచి వచ్చి తెలుగులో కూడా వంద కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించిన అతికొద్ది మంది హీరోల్లో ప్రదీప్ రంగనాథన్ ఒకరు. ఆయన నటించిన సినిమాలు తమిళంతో పాటు తెలుగులోనూ దాదాపు సమానమైన వసూళ్లను రాబడుతుండటం విశేషం. అయితే తనకి తెలుగు ఆడియెన్స్‌లో ఇంతటి ఆదరణ దక్కడానికి కారణం ప్రముఖ నిర్మాత దిల్ రాజు అని ప్రదీప్ సగర్వంగా ప్రకటించారు. తన మొదటి సినిమా 'లవ్ టుడే' విషయంలో దిల్ రాజు తీసుకున్న ఒక నిర్ణయం తన కెరీర్‌నే మార్చేసిందని ఆయన ఎమోషనల్ అయ్యారు.

నిజానికి 'లవ్ టుడే' సినిమాను తెలుగులో రీమేక్ చేయాలని చాలామంది భావించినప్పటికీ, దిల్ రాజు మాత్రం రీమేక్ వద్దు.. డబ్బింగ్ చేసి విడుదల చేద్దామనే పక్కా ప్లాన్‌తో ముందుకు వెళ్లారు. ఒరిజినల్ వెర్షన్‌లోని ఫీల్ మిస్ అవ్వకుండా తెలుగు ప్రేక్షకులకు అందించడం వల్లే ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఆ డబ్బింగ్ నిర్ణయం వల్లే ఈరోజు తెలుగు ఆడియెన్స్ తనను ఒక సొంత హీరోలా ఆదరిస్తున్నారని, ఈ క్రెడిట్ అంతా దిల్ రాజుకే దక్కుతుందని ప్రదీప్ రంగనాథన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రదీప్ చేస్తున్న క్రేజీ ప్రాజెక్టులపై కూడా దిల్ రాజు గారి మార్గదర్శనం ఉండటం ఆయన మార్కెట్‌కు పెద్ద అసెట్ అని చెప్పొచ్చు.



### బాలీవుడ్ బాక్సాఫీసుపై
## రాశీఖన్నా దండయాత్ర.

టాలీవుడ్ అందాల భామ రాశీ ఖన్నా ఇప్పుడు బాలీవుడ్‌లో జెట్ స్పీడ్‌తో దూసుకుపోతోంది. ఇప్పటికే తన గ్లామర్, నటనతో హిందీ ప్రేక్షకులను మాయ చేసిన ఈ బ్యూటీ, ఇప్పుడు ఏకంగా బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ సరసన నటించే బంపర్ ఆఫర్‌ను కొట్టేసింది. కామెడీ చిత్రాల కింగ్ అనీస్ బాజ్మీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌కు 'రామ్ ఔర్ శ్యామ్' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో రాశీ ఖన్నా ఒక కీలకమైన, గ్లామరస్ పాత్రలో మెరవబోతుండటం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో అక్షయ్ కుమార్‌తో వెల్కమ్, సింగ్ ఈజ్ కింగ్ వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన అనీస్ బాజ్మీ, దాదాపు 16 ఏళ్ల తర్వాత మళ్లీ అక్షయ్‌తో జతకడుతున్నారు. ఈ సినిమాలో అక్షయ్, విద్యాబాలన్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, రాశీ ఖన్నా సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలవబోతోందని టాక్. జనవరి 20న ముంబైలో ప్రారంభమైన ఈ సినిమా షూటింగ్, ప్రస్తుతం రెండో షెడ్యూల్ కోసం కర్జాత్‌కు షిఫ్ట్ కానుందట. ఈ నెల చివరలో ప్రారంభం కాబోయే ఈ షెడ్యూల్‌లో రాశీ ఖన్నా కూడా జాయిన్ కాబోతోందని తెలుస్తోంది. దర్శకుడు అనీస్ బాజ్మీ ఈ సినిమాపై ఫుల్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ఇందులో కేవలం కామెడీ మాత్రమే కాకుండా, రాశీ ఖన్నా గ్లామర్, అక్షయ్ మార్క్ యాక్షన్, అదిరిపోయే సాంగ్స్ ఇలా పక్కా మాస్ మసాలా ఎలిమెంట్స్ ఉంటాయని సమాచారం. దిల్ రాజు నిర్మిస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం' కథాంశంతో ఈ చిత్రానికి పోలికలు ఉన్నాయనే వార్తలు వినిపిస్తున్నా, నిర్మాత దిల్ రాజు కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు రెట్టింపు అయ్యాయి. అక్షయ్ కుమార్ 'భూత్ బంగ్లా' ఏప్రిల్ మధ్యలో విడుదల కానుండగా, ఇప్పుడు 'రామ్ ఔర్ శ్యామ్' షూటింగ్ కూడా శరవేగంగా సాగుతోంది. మొత్తానికి రాశీ ఖన్నా బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాట





### మహేష్ - రాజమౌళి 'వారణాసి'లో
## మరో బాలీవుడ్ భామ?

మహేష్ బాబు హీరోగా రూ. 1300 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న అడ్వెంచర్ ఎపిక్ 'వారణాసి'. ఈ చిత్రాన్ని రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఐమ్యాక్స్ (IMAX) ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ (కుంభ) విలన్‌గా నటిస్తుండగా, ఆర్. మాధవన్ కూడా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీ పై రోజుకో ఆసక్తికర వార్త బయటకు వస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో వేసిన భారీ వారణాసి సెట్‌లో మహేష్‌బాబు (రుద్ర), ప్రియాంక చోప్రా (మందాకిని)లపై కీలక సన్నివేశాలను రాజమౌళి చిత్రీకరిస్తున్నారు. అయితే సమాచారం ప్రకారం..

ఈ షెడ్యూల్ ముగియగానే ఒక గ్రాండ్ సాంగ్ షూటింగ్ జరగనుందని, అందులో మహేష్ బాబు సరసన నటించేందుకు మరో బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌ను చిత్రబృందం సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రియాంక చోప్రా తన పాత్ర కోసం ఒక అదిరిపోయే డ్యాన్స్ నెంబర్ ఉండాలని కోరగా, ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ఇక హాలీవుడ్ స్థాయి విజువల్స్ కోసం అంటార్కిటికా వంటి లొకేషన్లలో కూడా షూటింగ్ జరిపిన జక్కన్న, ఈ స్పెషల్ సాంగ్‌ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దబోతున్నారట. ఏప్రిల్ 7, 2027న ఉగాది కానుకగా విడుదల కాబోతున్న ఈ చిత్రం, భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



## 'స్పిరిట్'లో ప్రభాస్ ఊచకోత ఖాయం..

ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని హీరో ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్' చిత్రానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'స్పిరిట్' సినిమా షూటింగ్ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రానికి తాను రెండు పాటలు రాసినట్లు, మరో పాటకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సినిమా ఆల్బమ్ గురించి మాట్లాడుతూ, ప్రేక్షకులు ఒక మంచి క్లాసిక్ టచ్ ఉన్న పాటలను వినబోతున్నారని అన్నారు. దీంతో ప్రభాస్ వంటి మాస్ హీరో సినిమాలో క్లాసిక్ ఆల్బమ్ ఎలా ఉంటుందనే ప్రశ్న ఎదురవగా, సినిమా మొత్తం క్లాసిక్ శైలిలో ఉండదని, అయితే పాటలు మాత్రం ప్రత్యేకమైన క్లాస్ టచ్‌తో కుదిరాయని అనంత శ్రీరామ్ స్పష్టం చేశారు. అదే సమయంలో 'స్పిరిట్' సినిమాలో ప్రేక్షకులకు కావలసినంత యాక్షన్, ఊచకోత సన్నివేశాలు కూడా ఉంటాయని తెలిపారు. అనంత శ్రీరామ్ చేసిన వ్యాఖ్యల ప్రకారం, ఈ చిత్రంలోని పాటలు క్లాస్ టచ్‌లో ఉండగా, ప్రభాస్ పాత్ర మాత్రం పూర్తి స్థాయిలో మాస్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 'స్పిరిట్' చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో త్రిప్తి దిమ్రీ హీరోయిన్‌గా నటిస్తుండగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నారు. టిసిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషన్ కుమార్, ప్రభాకర్ రెడ్డి వంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.